అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 12 మార్చి 2023



బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణ బస్టాండ్‌ను యథావిధిగా కొనసాగించడానికి కృషి చేయాలని కోరుతూ గుట్ట అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దుంభవన్ లో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి చాడా వెంకటరెడ్డి, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ సింగిల్ విండో వైస్ చైర్మెన్ కాటబత్తిని ఆంజనేయులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్‌రాజ్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం)లో చేరికలు

నకిరేకల్: శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు సీపీఐ(ఎం) పోరాటాలకు ఆకర్షితులై శనివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుండాల సత్యనారాయణ, అన్నేబోయిన కిరణ్, బుర్రె సత్తయ్య, లింగమ్మ, బుర్రె సైదులు, మెట్టు శోభతోపాటు 25 కుటుంబాలు పార్టీలో చేరాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్యయాదవ్, మక్కా బుచ్చిరాములు, ఎర్ర రమేష్, సిర్పంగి అంజి, డెంకల లింగయ్య, కల్లూరి లింగయ్య, బట్ట లింగప్రసాద్, అవనీజ, బల్లెం వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



మోడీవి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- తప్పులెక్కడున్నా విచారణ జరపాలి
- అదాని అక్రమాలపై మోడీ సమాధానం లేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ-భువనగిరి

దేశంలో మోడీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నాడని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య విమర్శించారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లాకేంద్రంలోని రహదారి బంగ్లాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్, కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య మాట్లాడారు. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రో క్యాపిటల్, ప్రో హిందుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 23 నుండి 28 వరకు అదిలాబాద్ నుండి భువనగిరి మీదుగా హైదరాబాద్ వరకు జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్షల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేసిన అదాని కేంద్రానికి కన్పించడం లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్‌లో ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకన్నా ముందు దేశంలో లక్షల కోట్లు బ్యాంకు అప్పులు తీసుకొని అక్రమాలకు పాల్పడ్డ అధానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రమాదకరమైన పరిణామాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు అదాని, అంబానీలకు అందినకాడికి మోడీ దోచిపెడుతున్నాడని, సామాన్య ప్రజల నెత్తిపై ధరలు పెంచుతున్నాడని తెలిపారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా వారిని మతంవైపు మళ్లించడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. హిందువులకు, క్రైస్తవులకు, ముస్లింల మధ్య తగాదా పెడుతూ రాజకీయాల్లో పబ్బం గడుపుకుంటున్న మోడీ కుతంత్రాలను ప్రజలు గ్రహించాలన్నారు. అదాని ,అంబాని లాంటి వ్యక్తులకు దోచిపెడుతున్న దృశ్యంపై ప్రజలు దృష్టి సారించకుండా మత విద్వేశాలను సృష్టిస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థనే చిన్న బిన్నం చేసిన అదానిపై, అక్రమాలు చేస్తూ పట్టుబడ్డ కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే పై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ, ఐటి వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయని తెలిపారు. ఈ నెల 17 నుండి 31 వరకు కేంద్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రంలో మూడు యాత్రలు జన చైతన్య పేరిట నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత లేకున్నా అదానికి పోర్టులు, విమానాశ్రయాలు అప్పజెప్పడం సిబిఐ కి కనబడడం లేదా ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను అక్రమాలను జన చైతన్య యాత్ర ద్వారా వివరిస్తామన్నారు. మోడీ ప్రభుత్వ అవినీతి, అక్రమాల పాలనపై 10 లక్షల కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. 3లక్షల పోస్టర్లను, ఒక లక్ష బుక్లెట్లను ప్రింట్ చేయనున్నట్టు తెలిపారు. 28న భువనగిరిలో బహిరంగ సభ నిర్వహింస్తమన్నారు. అ సభకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు హాజరువుతారని తెలిపారు . ఈ యాత్రకు ప్రజలు సహకరించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ అదిలాబాద్ నుండి ప్రారంభమయ్యే జాతాను సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈనెల 23న ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ప్రారంభమయ్యే జనచైతన్య యాత్ర కరీంనగర్, సిద్దిపేట, జనగామ, భువనగిరి మీదుగా మేడ్చల్ వెళుతుందని తెలిపారు. జన చేతన యాత్రలో వీరయ్యతో పాటు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆశయ్య, స్కైలాబ్ బాబు, జయలక్ష్మి, లెల్లెల బాలకృష్ణ, అడివయ్యతో పాటు తను ఉంటానని తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలో బీజేపీ సంఘ పరివార ఆక్రమాలు పెరిగిపోయాయి అన్నారు. మత, కుల విద్వేషాలు రెచ్చగొట్టడానికి అబద్ధపు మీడియాను ప్రచారాన్ని ఎంచుకుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం లేదన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ప్రారంభం అవుతుందని 200 బైక్ ల ద్వారా స్వాగతం పలుకుతామన్నారు. భువనగిరిలో 3000ల మందితో బహిరంగ సభ నిర్వహింస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, నాయకులు వనం రాజు, వడ్డెబోయిన వెంకటేష్ పాల్గొన్నారు.

కుట్రలు, కుతంత్రాలతో ప్రజలను మభ్యపెట్టలేరు

- ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ నాయకులు కుట్రలు కుతంత్రాలతో ప్రజలను మభ్యపెట్టలేరని ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీజేపీ చిల్లర రాజకీయాలకు, చిల్లర చేష్టలకు బయపడే వారు తెలంగాణలో ఎవ్వరు లేరన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురించి మాట్లాడేటప్పుడు బీజేపీ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలన్నారు. కేసీఆర్‌ని, కవితని విమర్శించే స్థాయి నరేంద్రమోడీకి, సంజయ్‌కి, బీజేపీ నాయకులకు లేదని మండిపడ్డారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న పార్టీ బీజేపేనని, పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని, రానున్న ఎలక్షన్‌లో తగిన బుద్ధి చెప్పి పాతాళంలోకి దేశ ప్రజలు తొక్కేస్తారని హెచ్చరించారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసే సన్నాసులకు తగిన బుద్ధి చెబుతామని, తొందర్లోనే రాజకీయాలలో కనుమరుగయిపోతారని అన్నారు. కల్వకుంట్ల కవిత ఆమె బీఆర్ఎస్ తరపున పోటీ చేసినప్పటికీ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న తర్వాతే సొంతంగా తెలంగాణ జాగృతి సంస్థ నిర్మించుకొని ఆ సంస్థ ద్వారా రాష్ట్రంలో ఉద్యమం నిర్వహించి మహిళలను జాగృతి పరిచిందన్నారు. ఒక గొప్ప సంకల్పంతో జాగృతి సంస్థ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో కూడా ఒక చైతన్యాన్ని ఉద్యమబాట పట్టిన కవిత చరిత్ర తెలుసుకో బండి సంజయ్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రస్థానంలో వెళ్లిపోతుందని, జాతీయ రాజకీయాల్లోకి వస్తే ఎక్కడ బజారు పాలు అయితారేమో అని భయంతోనే, కేసీఆర్ కూతురు మీద ఒక నింద వేసి టార్గెట్ చేసి రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు.అరుపులకు భయపడే పరిస్థితి కవితకు లేదన్నారు. ఎమ్మెల్సీ కవిత ఎంపీగా ఉన్నపుడు ఆడవాళ్ల గురుంచి పార్లమెంట్లో అనేక సార్లు మాట్లాడారని గుర్తు చేశారు. వెంటనే మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చింత కింది చంద్రకళ మురాహరి, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి,వార్డు కౌన్సిలర్ మొర్తాల సునీత రమణారెడ్డి, కౌన్సిల్ సభ్యులు బింగి లత, మొరిగాడి సుజాత ,భాగ్య , మల్లమ్మ మహిళా సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ఏజెంట్

- ఆదాని, అంబాని, మోడీ మిత్రులు
- ఔషధాలపై జీఎస్టీని రద్దు చేయాలి
- టీఎంఎస్ఆర్‌యూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జూలకంటి



నవతెలంగాణ-నల్లగొండ

కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు ఏజెంటుగా పనిచేస్తూ ప్రజలకు ద్రోహిగా నిలిచిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రేసెంటేటివ్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యంనగర్‌లో మనోరమ హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశాలకు జూలకంటి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు మల్లు స్వరాజ్యం నగర్‌లో టీఎంఎస్ఆర్‌యూ, ఎఫ్ఎంఆర్ఐ జెండాలను ఆవిష్కరించి, అమరవీరుల స్థూపానికి యూనియన్ నాయకులతో కలిసి పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఆదాని అంబానీలు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి మంచి మిత్రులన్నారు. ఆధాని కుంభ కోణంపై సమగ్ర విచారణ జరిపి బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి కట్టించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు దాసోహమై దేశ సంపదను దోచి పెడుతున్నారని తెలిపారు. అదే కోవకు చెందిన ఆదాని భారతదేశంలోని అత్యంత సంపన్నుడిగా ఎదిగిన వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 2002లో మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పుడు ఆదానీ మోడీ మధ్య సంబంధాలు మొదలయ్యాయని, ఆ సంబంధాలతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను దాసోహం చేస్తూ కోట్ల సంపదను నరేంద్ర మోడీ ఆదానికి దోచి పెడుతున్నారని విమర్శించారు. నిరంతరం దేశభక్తితో మాట్లాడుతున్న మోడీ ఈ దేశ ప్రజలపై పెనుబారాలు మోపుతూ దేశ సంపదను కొంతమందికి దోచిపెట్టడం, దేశభక్తా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి, రైతు రంగానికి నిధుల ఊసే లేదన్నారు. కానీ పెట్టుబడిదారీ కార్పొరేటర్లకు లక్షల కోట్లు కేటాయించడం దుర్మార్గమన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో నల్లగొండ జిల్లా ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో కౌన్సిల్ సమావేశాలు జరపడం సంతోషంగా ఉందన్నారు. తొమ్మిది సంవత్సరాలకాలంలో మోడీ ప్రభుత్వం ఏ ఒక్క రంగానికి ఉపయోగపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం మత సామరస్యాలను విఘాతం కలిగించేందుకు కుట్రలు చేసిందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మోడీ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఈడీ, సీబీఐలు భజనలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ లౌకిక విధానాలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తూట్లు పొడుస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రాష్ట్రాలలో వెనుకబడిన కులాలపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నరేంద్ర మోడీ మార్చే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ విలువలను బీజేపీ దిగజారుస్తుందన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు భాను కిరణ్, కార్యదర్శి రాజు బట్ మాట్లాడుతూ ఔషధాలపై జీరో జీఎస్టీని చేయాలన్నారు. మందుల ధరలను తగ్గించి, ఆన్‌లైన్ మందుల అమ్మకాలను ప్రభుత్వం నింపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ ఫార్మా వ్యాక్సిన్ కంపెనీలను పునరుద్ధరించాలని తెలిపారు. మెడికల్ సేల్స్ రిప్రే సెంటేటివ్స్‌కు కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలన్నారు. నల్లగొండ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఆర్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సునీల్, దేబా శిష్ రామ్, జిల్లా అధ్యక్షులు నిరంజన్, కోశాధికారి పీ.రమేష్, కార్యవర్గ సభ్యులు సుధాకర్, స్వామి, సాయిరాం, నరేష్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం, దొడ్డు కొమరయ్య భవనం నుండి గడియారం వరకు వివిధ డిమాండ్లతో బారి ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 500 మంది యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలి



నవతెలంగాణ-పాలకవీడు

అటవీభూములను సాగు చేసుకున్న గిరిజనులందరికీ హక్కు పత్రాలివ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని శూన్యపాడు గ్రామంలో సూర్యాపేట జిల్లా గిరిజన చైతన్యయాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఎన్నో ఏండ్లుగా అటవీని నమ్ముకుని గిరిజనులు,అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు.అనేక ఏండ్లుగా సీపీఐ(ఎం), గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసిన ఫలితంగా 2006లో వామపక్ష పార్టీలు పార్లమెంట్‌లో బలపరిచిన సందర్భంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం తెచ్చిందని గుర్తు చేశారు.అటవీ హక్కుల చట్టం వచ్చిన తర్వాత అనేక పోరాటాల ఫలితంగా గిరిజనులకు ఆరకొర పట్టాలు ఇచ్చారే తప్ప,ఎవరికి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. రాష్ట్రంలో 11 లక్షలా 40వేల మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేసుకుం టున్నారని, వారంతా అటవీహక్కులపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నా రన్నారు.విషయాన్ని సీపీఐ(ఎం), గిరిజనసంఘం నాయకులతో కలిసి సీఎం కేసీఆర్‌ను కలిసి వివరించామన్నారు.అందరికీ పట్టాలిస్తామని సీఎం హామీ ఇచ్చారని, కానీ ఆచరణలో అది సాధ్యం చేయడం లేదని విమర్శించారు. మునుగోడు ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో సాగు చేసుకుంటున్న గిరిజన సోదరులందరికీ పట్టాలిస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఫిబ్రవరి నెలలో పట్టాలిస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. సీపీఐ(ఎం),సీపీఐ ఒత్తిడి ఫలితంగా నిన్న అసెంబ్లీలో అందరికీ హక్కు పట్టాలిస్తామని చెప్పారని పేర్కొన్నారు. కానీ రాష్ట్రంలో 11 లక్షల మంది గిరిజనులు దరఖాస్తు చేసుకుంటే కేవలం నాలుగు లక్షల మందికి హక్కు పత్రాలు ఇస్తామనడం న్యాయం కాదన్నారు.సాగు చేసుకుంటూ అనుభవిస్తూ దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబానికి హక్కు పత్రాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణగిరిజన సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంతప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం చేస్తున్న పోరాటంలో పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు.200 మంది పోడు భూములకు పట్టాలివ్వాలని దరఖాస్తు చేసుకుంటే కేవలం 83 కుటుంబాలకే పట్టాలు ఇవ్వాలని డీఎల్సీ నిర్ణయించడం అన్యాయమన్నారు.పాలకీడు మండలంలో 2004 మంది దరఖాస్తు చేసుకున్నారని కేవలం 49 మందిని ఎంపిక చేశారన్నారు.ఇది అవాస్తవం అశాస్త్రీయంగా ఉన్నదని దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలను విచారణ చేసి ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్, సహాయ కార్యదర్శి మడావత్ రవినాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలు నాయక్, రాజేందర్ నాయక్, పాండునాయక్, పాపానాయక్, ఉదయనాయక్, రాజునాయక్, హతీరామ్ నాయక్, కిషన్‌నాయక్, చంద్రసింగ్‌నాయక్, వాలీబాయి,రత్నావతి, వినోద్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శివాని హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం గుండెపోటుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంఈఓ బాలాజీ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. వివిధ ప్రధాన కూడల్లో గుండెపోటు వస్తే తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు విద్యార్థులు సీపీఆర్ వినియోగించే పద్ధతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నట్టుండి కుప్పకూలిపోవడం, ఆ తర్వాత ప్రాణాలు కోల్పోవడం పెరిగిపోయాయని చెప్పారు. గుండెపోటు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన లేకపోవడంతో వారిని కాపాడలేకపోతున్నారన్నారు. సీపీఆర్ విధానం వల్ల గుండెపోటు వచ్చిన వారిని ప్రాణాలతో కాపాడవచ్చని సూచించారు. సీపీఆర్‌పై ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, కౌన్సిలర్ కుందూరు నాగలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ కుందూరు శ్యాంసుందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తొట్ల మల్సూరు అడుగు జాడల్లో నడవాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు,కల్లుగీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు తొట్ల మల్సూరు అడుగు జాడల్లో నేటితరం నడవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక సంఘంకార్యాలయంలో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు తొట్ల మల్సూర్ 24వ వర్ధంతిలో ఆయన మాట్లాడారు.నీరు పేద గౌడ కుటుంబంలో జన్మించిన మల్సూర్ పాలేరుగా తన జీవితాన్ని ప్రారంభించి ప్రజా ఉద్యమ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. తన 17 ఏట నిజాం సర్కారు ఎలుబడిలో విసునూర్ దొరల కుటుంబాలు ఎర్రబాడు, జెన్నారెడ్డి భూస్వాముల పెత్తందారీ విధానం కింద గ్రామాలు నలుగుతున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఏర్పడిన గుత్ప సంఘంలో సభ్యుడిగా చేరారని వివరించారు.ఆనాటి సూర్యాపేట ప్రాంత కమ్యూనిస్టు నాయకుల శిక్షణలో కమ్యూనిస్టు గెరిల్లాగా మారి దళసభ్యులుగా పనిచేశారని చెప్పారు.మొదట బీంరెడ్డి నర్సింహారెడ్డి దళంలో



వున్న మల్సూర్ దళనాయకుడి స్థాయికి ఎదిగారని తెలిపారు.ఆనాడు ఆయుధాలలో ప్రధానమైన స్టెన్‌గన్‌ను కేటాయించారని,దీంతో స్టెన్‌గన్ మల్సూర్‌గా గుర్తింపు పొందారన్నారు.నిజాం వ్యతిరేక పోరాటాలలో సూర్యాపేట, జనగామ తాలూకాలలో ప్రధానమైన ప్రాంతాలలోకి వెళ్లి ప్రజల పక్షాన నిలిచిన గెరిల్లా దళం నాయకుడిగా మూడేండ్ల పాటు పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సూర్యాపేట పోలీస్‌క్యాంపులో అనేక చిత్రహింసలకు గురైన తర్వాత ఖమ్మం ఓపెన్ జైలుకు తరలించారన్నారు.అక్కడి నుండి కర్నాటకలోని గుల్బార్గ జైలులో కొంతకాలం ఉంచి అటు తర్వాత మహారాష్ట్రలోని జాల్నా జైలుకు పంపించారని పేర్కొన్నారు.1976లో ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 16 నెలల పాటు సెంట్రల్ జైల్లో నిర్బంధించబడ్డారని చెప్పారు.సీపీఐ(ఎం) పక్షాన ఆయన తుంగతుర్తి పంచాయతీ సమితికి 1979, 83లలో అధ్యక్షుడిగా దొరలపై పోటీచేశారని పేర్కొన్నారు. తన స్వగ్రామం చిల్పకుంట్ల గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా, ఎల్కపల్లి సింగిల్‌విండో చైర్మెన్‌గా రెండుసార్లు ఎన్నికయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, గుణగంటి కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, జిల్లా కమిటీసభ్యులు పొడిశెట్టి సైదులు, అబ్బగాని కాశయ్య,బోడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ భూములు మరియు ప్రభుత్వ భూములు వివిధ రకాలుగా గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, కోతి సంపత్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణపరిధిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో సర్వేనెంబర్ 185లో కొందరు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్లాట్లుగా విక్రయిస్తున్నారని తెలిపారు.గతంలో కూడా మున్సిపాలిటీ పరిధిలో లేఅవుట్ స్థలాలు ఆక్రమించుకున్న విషయంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన రాలేదన్నారు .ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా సరిహద్దులు నిర్ణయించి బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అంతేకాకుండా కుంటల చొప్పున భూములను రిజిస్ట్రేషన్ చేయడం వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన 10శాతం ఆదాయం కోల్పోతున్నామన్నారు.ఇండ్ల స్థలాలకు గుంటల చొప్పున కాకుండా గజాలు చొప్పున రిజిస్ట్రేషన్ చేయాలన్నారు.సరైన డాక్యుమెంట్లు ఉన్న భూములను మాత్రమే రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.



కొనసాగుతున్న పద్య, సాంఘిక నాటిక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



జాతీయస్థాయి పద్య సాంఘిక నాటిక పోటీలు రెండు రోజు శనివారం సాగాయి. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు భుజంగరావు, సెక్రటరీ పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. "మహామంత్రి తిమ్మరుసు" పద్య నాటకం, పక్కింటి మొగుడు సాంఘిక నాటిక పోటీలు ఆకట్టుకున్నాయి. ఉత్సవ భరితంగా పోటీలు జరిగాయి.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల పోలీస్ స్టేషన్‌లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ ఆడ పడుచు మీద, గౌరవ ఎమ్మెల్సీ పదవిలో ఉన్న మహిళ మీద ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని, అతని మీద చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తొండలవాయ్ సర్పంచ్ బింగి కొండయ్య, నార్కట్‌పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నాయకులు వేముల నర్సింహ, ముంత వెంకన్న, గడ్డం పశుపతి, కొరివి శివరాం, పన్నాల కృష్ణారెడ్డి, జిల్లా పృధ్వి, మాదస్ నర్సింహ, బోడ శంకర్, జక్క మురళీ, ముక్కిరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై, ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని తాటి కోల్ గ్రామానికి చెందిన 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి తమ పార్టీలోనికి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకు అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్.రెడ్డి, ఎంపీటీసీ జూలూరు ఉత్తరమ్మ, ఉప సర్పంచ్ సామల రవి, పల్స కాటన్ గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, సత్యనారాయణ, జూలూరు రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

● రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-నాంపల్లి

దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ప్రతిఘటనే ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ అని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాంపల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఐక్య మండల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు వారు ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 2వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల ముందర ధరలు తగ్గిస్తానని, యాటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబం



అకౌంట్లో 15 లక్షలు వేస్తామని వాగ్దానాల అమలును మరిచారన్నారు. మోడీ వాగ్దానాలకు భిన్నంగా కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, ఈ విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న మూడు సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభం నుండి గట్టెక్కాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశంలో రైతు సంఘాలు గగ్గోలు పెడుతుంటే మూడు రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతుల ప్రాణాలను బలి తీసుకున్నారని విమర్శించారు. కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలపై, మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ ప్రచార క్యాంపెయిన్ గ్రామస్థాయి వరకు తీసుకుపోవాలని, అందుకోసం జనరల్ బాడీలు, సభలు, సమావేశాలు, జీపు జాతాలు నిర్వహించాలని కోరారు. ఈ సదస్సులో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాషిపాక ముత్తిలింగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కొమ్ము వెంకటయ్య, ముఖేష్, యాదయ్య, మరియమ్మ ఈరమ్మ, సులోచన, రాములమ్మ, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

● చిట్యాలలో పర్యటించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

డ్రెయినేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం చిట్యాల పట్టణంలో ఆయన పర్యటించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా పట్టణంలోని 4, 5 వార్డుల్లో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఉదయం ఆరు గంటల నుండే మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మెన్ కురెల్ల లింగస్వామి, కమీషనర్ మందడి రామ దుర్గారెడ్డి, కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి అన్ని వీధులు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిల



సహకారంతో అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, గంట శ్రీనివాస్‌రెడ్డి, కాకులారపు బొర్రారెడ్డి, షీలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం



దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బండి సంజయ్ తెలంగాణ మహిళా సమాజాని కించపరుస్తూ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బస్టాండ్ సమీపంలోని ప్రధాన రహదారిపై శనివారం మహిళలు బండి సంజయ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ గుండు సంజయ్, నత్తి నారాయణ నోరు ఫినాయిల్‌తో కడుకోవాలన్నారు. బండి నోటిని అదుపులో పెట్టుకోని మాట్లాడాలన్నారు. తెలంగాణ మహిళా సమాజానికి కించపరిస్తే మహిళలు బండి సంజయ్ బట్టలు ఊడదీసి కొడతారని తెలిపారు. బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి, పొన్నబోయిన భూదేవి సైదులు, తస్కిన్ సుల్తానా, రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన రహతలి, వేముల రాజు, గుడిపల్లి కృష్ణ ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అరెస్టు చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో మహిళలతో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే చిరుమర్తితో కలిసి స్థానిక పోలీస్



నకిరేకల్

స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్‌గౌడ్, నకిరేకల్, కేతేపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, మారం వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదారెడ్డి, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు నాగలక్ష్మి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్ షహనాజ్ బేగం, సోయాబ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

డిండి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల



మిర్యాలగూడ

కవితపై బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపీటీసీ 2 భూషిపాక వెంకటయ్య, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, బలముల తిరుపతయ్య, కలీం, గుర్రం సురేష్, మేడమోని నిరంజన్, రషీద్, తండు శ్రీను, ఏసోబు, రామస్వామి,



డిండి

ప్రమీల, జానకి, అనసూయ, కృష్ణమ్మ, రాములమ్మ, జయమ్మ, భూషిపాక అలివేలు, అన్వర్, వెంకటరమణ, బద్దెల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

● కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతరాములు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 25 వరకు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతరాములు పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా యాదగిరిగుట్టలో వేలాదిమంది గీత కార్మికులతో జరిగిన బహిరంగ సభలో చేసిన 25 తీర్మానాలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన గౌడ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. కల్లుగీత కార్మికుల హామీలు, డిమాండ్‌లు నేరవేర్చాలన్నారు. డిమాండ్ల సాధన కోసం మార్చి 15 నుండి 25 వరకు జరిగే కల్లుగీత కార్మికుల పరిరక్షణ పాదయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వారబంధి పద్ధతిని ఎత్తివేయాలి

● విలేకరుల సమావేశంలో ముదిరెడ్డి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వారబంధి పద్ధతిని ఎత్తివేయాలని కాంగ్రెస్ కిసాన్సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రాజీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. వారబంది పద్ధతి ఉండడం వల్ల పంటలకు సరిగా నీరు అందడం లేదని వాపోయారు. కాలువ చివరి భూములకు నీరందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. వారబంది పద్ధతిని ఎత్తివేయాలని గతంలో ఎన్ఎస్‌పీ ఎస్‌సీని కలిసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చామని గుర్తుచేశారు. వారబంది పద్ధతిని ఎత్తివేస్తున్నామని ఎమ్మెల్యే భాస్కరరావు కూడా హామీ ఇచ్చారని, కాని వారబంది పద్ధతిని కొనసాగించడం వల్ల పంటలకు నీరు అందడం లేదన్నారు. నిరంతరంగా విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంటలకు నీరు అందటం



లేదని చెప్పారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే వారబంది పద్ధతి ఎత్తివేయాలని కోరారు. 24 గంటలు కరెంట్ అందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, వేములపల్లి మండల అధ్యక్షులు కాంతారెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ. సలీం, మండల నాయకులు మేడ సురేందర్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, అర్జున్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు నిర్ణయించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులు భవిష్యత్తు నిర్ణయించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని మండల విద్యాధికారి బాలాజీ నాయక్ కోరారు. శనివారం సెయింట్ జాన్స్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు అనేక సంస్కృతి కర్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు అరు ణకుమారి, వెంకన్న, లక్ష్మణ్, గోపి, పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాసరెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

నవతెలంగాణ-కేతపల్లి

కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామంలో శ్రీశ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం మండపం వద్ద గుప్త నిధుల కోసం శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు కళ్యాణం మండపం వద్ద బండలు తోమేశారు. స్థానికుల కథనం ప్రకారంగా వివరాలు ఇలా ఉన్నాయి. దండుపాలెం గ్రామంలో సీతారామచంద్ర స్వామి దేవాలయం కల్యాణ మండపం వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం గ్రామస్తులు వెళ్లి చూడగా బండలు తొలగించి ఉన్నాయని చెప్పారు.

పరిశోధనలకు విశ్వవిద్యాలయాలు కేంద్ర బిందువు

● ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పరిశోధనలకు విశ్వ విద్యాలయాలు కేంద్ర బిందువుగా మారి, సమాజానికి ఉపయుక్తమైన పరిశోధనలు విశ్వవిద్యాలయాల నుండి రావలసిన అవసరం ఉందని ఎంజీ.యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ ఐసీఎస్ ఎస్ఆర్, దక్షిణ ప్రాంతీయ కేంద్రం ఎస్ఆర్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధకులు, యువ అధ్యాపకులకు పరిశోధన పద్ధతులపై నిర్వహిస్తున్న మూడు రోజుల వర్క్ షాప్‌ను ఆచార్య గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన మారుతున్న సామాజిక పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటిపై క్షున్నమైన అధ్యాయనాలు జరగడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందన్నారు. పరిశోధనల్లో నైతిక ప్రమాణాలు తప్పకుండా పాటించినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని చెప్పారు. సామాజిక శాస్త్రాల్లో మెరుగైన పరిశోధనలు నేటి సమాజానికి ఎంతైనా అవసరం ఉందన్నారు.

పరిశోధనలకు సహకారం ఉంటుంది

ఐసీఎస్ఎస్ఆర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బీ.సుధాకర్‌రెడ్డి

ఐసీఎస్ఎస్ఆర్ సంస్థ ద్వారా పరిశోధకులకు సహకారం ఉంటుందని ఐసీఎస్ఎస్ఆర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బీ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. నూతన పరిశోధనలకు, ప్రాజెక్టులకు, పుస్తక ప్రచురణలు, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు సమర్పించేందుకు గ్రాంట్లు, కొంగొత్త ఆలోచనలతో తమను సంప్రదించిన వారికి తప్పకుండా ప్రోత్సాహం లభిస్తుందన్నారు. నేడు మన దక్షిణ ప్రాంతంలో ప్రతి విశ్వవిద్యాలయానికి సహకారం అందించినట్లు , ఇక ముందు కూడా మరింత సహకారం అందించేందుకు సదా ముందు వరసలో ఉంటామని చెప్పారు. నేటి కార్యశాలలో సామాజిక శాస్త్రాల పరిశోధన పద్ధతులు, ప్రాథమిక లక్షణాలపై ఆచార్య జాకబ్ కల్లె ఉపన్యసించారు. ఆచార్య బీ.సుధాకర్‌రెడ్డి ఎస్‌పీఎస్ఎస్ సిద్ధాంతాన్ని పరిచయం చేశారు. ఈ నూతన సాఫ్ట్‌వేర్ ప్రాముఖ్యతను, ఆవశ్యకతను వివరించారు. ఆచార్య డీ.చెన్నప్ప పరిశోధన అంశాల ఎంపిక, పరిశోధన నమూనాల రకాలు పరిశోధన సాగించుటలో తగు జాగ్రత్తలపై వివరించారు. డాక్టర్ అనురాధరెడ్డి పాలమూరు విశ్వవిద్యాలయం మహబూబ్నగర్ సమాచార సేకరణపై పరిశోధకులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ ముఖ్య పరిశోధకురాలుగా, డాక్టర్ ఆకుల రవి సహా పరిశోధకులుగా వ్యవహరించారు. ఐసీఎస్ఎస్ఆర్ సమర్పణలు జరిగిన పరిశోధన గ్రంధాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ మూడు రోజుల కార్యశాలకు కన్వీనర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల రవి, కో కన్వీనర్‌గా డాక్టర్ అంజిరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మిరియాల రమేష్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బింగి శంకర్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు బింగి శంకర్ జన్మదినం సందర్భంగా శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండలవాయ్ సర్పంచ్ బింగి కొండయ్య, బింగి మహేష్, సైదులు, పశుపతి తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి

● పెన్షనర్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ



కనీస వేతనం రూ.9వేలు ఇవ్వాలని తెలంగాణ రిటైర్డ్ పర్సన్స్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆల్ ఇండియా పిలుపుమేరకు శనివారం డివిజన్ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ విధానం సరిగా లేదని, అనేక అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు రిటైర్డ్ అయితే వారికి కనీస పెన్షన్ అమలు కావడం లేదని వాపోయారు. పోస్టల్, ఆర్టీసీ డిపార్ట్మెంట్‌లో కొన్ని కేటగిరీల వారికి అతి తక్కువ పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు. కనీస పెన్షన్ రూ.9వేలు ఉండాలని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సత్యనారాయణరావు, ఏ. లక్ష్మీనారాయణ, పీ. రమణారెడ్డి, బిక్షమయ్య, ఎంఏ. ఘని, చల్ల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

● ఎంజేపీబీ ప్రిన్సిపాల్ దిల్ ఖిస్ జహ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో ప్రశ్నా పత్రాన్ని చదివి ప్రశాంత వాతావరణంలో జవాబులు రాసి మెరుగైన ఫలితాలు సాధించాలని మహాత్మ జ్యోతిబాపూలే బాయ్స్ నార్కట్‌పల్లి ప్రిన్సిపాల్ షేక్ దిల్ ఖిస్ జహ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల ఆవరణలో జరిగిన నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. విద్యార్థులు అధ్యాపకులు సూచించిన విధంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.వాజిద్ అలీ, ఉపాధ్యాయులు హిమని, మధుసూదన్, మహమ్మద్ నుస్రత్ అలి, సుధీర్ పాల్గొన్నారు.

అలరించిన సాస్కృతిక కార్యక్రమాలు

మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల నాలుగో వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వతహాగా జానపద, పురాణాల నాటికలను వేసి అలరించారు.

నగేష్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

● వివరాలు వెల్లడించిన డీఎస్పీ పానకంటి వెంకటగిరి

నవతెలంగాణ-నల్లగొండ/హాలియా



ఈనెల 5న త్రిపురారం మండలం అంజన్నపల్లిలో జరిగిన ఎర్రగొల్ల నగేష్ (27) హత్య కేసును త్రిపురారం పోలీసులు ఛేదించారు. వివరాలను శనివారం హాలియా పోలీస్ స్టేషన్‌లో మిర్యాలగూడ డీఎస్పీ పానకంటి వెంకటగిరి వివరాలు వెల్లడించారు. ఈనెల ఐదున ఎర్రగొల్ల నగేష్, ఆయన తమ్ముడు ఎర్రగొల్ల సతీష్ ఇద్దరు కలిసి భోజనం చేసి ఒకే దగ్గర నిద్రించారు. ఆరోవ తేదీ తెల్లవారుజామున సతీష్ లేవడంతో ఆయన పక్కన పండుకున్న నగేష్ కనిపించలేదు. దీంతో సతీష్ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సమాచారం ఇచ్చిన నగేష్ ఆచూకీ తెలియలేదు. కుటుంబ సభ్యులు అదే రోజు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన కంచి గట్ల శ్రీనివాస్‌పై అనుమానం వచ్చి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడనే కక్షతో పథకం ప్రకారం భార్యతో కలిసి నగేష్‌ను హత్య చేసినట్లు వివరించాడు. వెంటనే పోలీసులు శ్రీనివాస్ అతని భార్యని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన ఆలియా సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ శోభన్‌బాబు, సిబ్బంది రవి, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, రాములను డీఎస్పీ అభినందించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
ఆదివారం 12 మార్చి 2023



సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి కోరారు.శనివారం మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.ఈనెల 13వ తేదీన మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ హాజరవుతారని తెలిపారు.కార్యక్రమానికి బంజారా నాయకులు, ఉద్యోగస్తులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజు జయంతిని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి,చూడా లింగారెడ్డి, శంకర్‌నాయక్, ఉషా,రామ్‌కిషన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్, బద్దం ప్రశాంత్ ,సురేందర్‌నాయక్,నాగునాయక్, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు

కోదాడరూరల్ :విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఎంఈఓ సలీం షరీఫ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలుర హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు జరగబోవు పబ్లిక్ పరీక్షల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.పదవ తరగతి పరీక్షల్లో11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్ష నిర్వహిస్తున్నందున పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజారావు, రామకృష్ణ, భిక్షం పాల్గొన్నారు.





తొట్ల మల్సూర్ ఆశయ సాధన కోసం పోరాటాలు ఉధృతం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు తొట్లమల్సూర్ ఆశయ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.తొట్ల మల్సూర్ 24వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం జరిగిన మహత్తర సాయుధ తెలంగాణ పోరాటంలో దళ కమాండర్‌గా పని చేసి రజాకార్లకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు.సాయిధ పోరాటంలో పాల్గొని మూడేండ్ల పాటు గుల్బర్గాలో జైలుజీవితాన్ని సైతం అనుభవించారని తెలిపారు.అనేకమంది పేదలకు ప్రభుత్వ పోరంబోకు, బంజరాయి భూములను పంచిన దాంట్లో మల్సూర్ పాత్ర మరువలేనిదన్నారు.ప్రజల సంపాదనను దోచుకొని గుర్రాల ద్వారా హైదరాబాద్‌కు తరలిస్తున్న వారిని అడ్డుకొని ప్రజలకు పంచరని తెలిపారు.ఎర్రబాడు ప్రాంతాలలో దొరలు, జమీందారులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు నిర్వహించారని కొనియాడారు.నూతనకల్ జెడ్పీటీసీగా సీపీఐ(ఎం) నుండి గెలుపొంది చిల్పకుంట్ల కేంద్రంగా చేసుకొని అనేక ప్రజా సమస్యలను పరిష్కారం చేశారని పేర్కొన్నారు.సీపీఐ(ఎం)పై ఎన్ని నిర్బంధాలు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొని పార్టీని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. గీత కార్మిక సంఘం తొలి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి గీత కార్మికుల సమస్యల కోసం పనిచే పరిష్కారం చేశారని తెలిపారు. అనేక కూలి, భూమి పోరాటాలు నడిపి కూలి రేట్లు పెంచారని చెప్పారు. దళితులకు భూములు,ఇండ్ల స్థలాల పంపిణీలో తొట్ల మల్సూర్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.తొట్ల మల్సూర్ స్ఫూర్తితో నేటి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెడుతూ పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపడం దుర్మార్గమన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని రక్షించుకోవడం కోసం పార్టీ ఆధ్వర్యంలో జరిగే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,వేల్పుల వెంకన్న, జె.నర్సింహారావు, వీరబోయిన రవి,చివ్వెంల మండల కన్వీనర్ బచ్చలకూరి రామ్‌చరణ్, రామ్‌చరణ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, ఉపాధ్యక్షులు శీలంశ్రీను, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి ,రిటైర్డ్ తహసీల్దార్ పెరుమాళ్ళ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు గీత కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగాని పోరాటం చేసిన అమరవీరుడు తొట్లమల్సూర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని తొట్లమల్సూర్ స్మారక భవనంలో నిర్వహించిన మల్సూర్ 24 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శంకర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంజపెల్లి లక్ష్మయ్య ,కూసుసైదులు,బాణాల నర్సిరెడ్డి, బాలగాని సోమయ్య,బత్తుల శ్రీను,పోయిలపాక మధు తదితరులు పాల్గొన్నారు.



జనచైతన్యయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల భవనంలో జరిగిన హుజూర్‌నగర్‌రూరల్ మండలకమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు.సామాన్య పేద ప్రజలను దోచిపెట్టి కార్పొరేట్లకు లబ్ది చేకూరుస్తుందన్నారు.జిల్లాలో జనచైతన్య యాత్ర ఈనెల 25, 26వ తేదీలలో ఉంటుందన్నారు.29న హైదరాబాద్‌లోని ముగింపు సభ ఉంటుందన్నారు.ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఈ యాత్రను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిబ్రహ్మం, మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,తంగెళ్ల వెంకటచంద్ర, మండలకమిటీ సభ్యులు చింతకుంట్లవీరయ్య, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, నూకరాజుల లక్ష్మీనర్సింహ, చందాలభిక్షం, సిద్దెల వెంకటయ్య షేక్ ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా నిజాముద్దిన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా ఎండి.నిజాముద్దిన్‌ను నియమిస్తూ శనివారం మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సోహెల్ నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిజాముద్దిన్ మాట్లాడుతూ జిల్లా మైనార్టీ సమస్యలను స్థానిక ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పరిష్కరి స్తుందన్నారు.తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎక్కువ సభ్యతాలను సేకరించాలి

నవతెలంగాణ-చిలుకూరు

టీడీపీ ఆధ్వర్యంలో ఎక్కువ సభ్యత్వాలను సేకరించాలని కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు.శనివారం మండలంలోని రామాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి సభ్యత్వ సేకరణ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు.తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తన సోలాభం కోసమే తెలంగాణను కుటుంబ పార్టీగా వాడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు సాతులూరి గురవయ్య,వైస్‌ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు,సర్పంచ్ మీసాలగంగాలింగయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వేమూరి మోహన్‌రావు,భగత్,వివేక్ పాల్గొన్నారు.

కోటేశ్వరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అమరజీవి నందమూరి కోటేశ్వరావు ఆశయ సాధనకు పెంచికల్‌దిన్న యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో జరిగిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి కోటేశ్వరరావు ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు.రానున్న కాలం కమ్యూనిస్టులదేనని, ప్రపంచ దేశాలన్నీ కమ్యూనిస్టు వైపు చూస్తున్నాయన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,రైతు, కార్మిక,మహిళా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు జనచైతన్య యాత్రలు చేపడుతున్నట్టు తెలిపారు .కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ గడిని ఎనిమిదేండ్ల కాలంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచుతూ, పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతూ ప్రజల నడ్డి విరుస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకోవడమే ప్రధాన ఎజెండాగా సీపీఐ(ఎం) తన పంథా కొనసాగిస్తుందన్నారు.ఈ నెల 17 నుండి 29 వరకు జరిగే జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 26వ తేదీన నేరేడుచర్లలో జన చైతన్యయాత్ర సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.సభకు సంఘీభావంగా బైక్ ర్యాలీ ఉంటుందన్నారు.ర్యాలీని పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం గ్రామంలో పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పెల్లి చిన్నవెంకులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండలకార్యదర్శి సిరికొండ శ్రీను, మర్రి నాగేశ్వరరావు, కుంకు తిరుపతయ్య,కట్టమధుబాబు, నందమూరిబాబురావు, పాలకూరి రాములమ్మ మురళీ, అప్పారావు, బొప్పన.రాణమ్మ,అల్వాల శ్రీధర్, జీడిమెట్ల రవి, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం,రిజర్వేషన్ల పరిరక్షణ కోసం 14న చలో హైదరాబాద్

• కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాజ్యాంగము,రిజర్వేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం మార్చి 14న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి దళితులు అధిక సంఖ్యలో తరలిరావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో నిర్వహించిన ఆ సంఘం



జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలన చేస్తూ దళితులు, మహిళలు, మైనార్టీలపై దాడులు చేస్తుందన్నారు.బీజేపీ మొదటిసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ వ్యాప్తంగా దళితులపై జరిగిన దాడులను పరిశీలిస్తే రోజురోజుకు దళితులు మహిళలపై దాడులు పెరుగుతున్నాయే తప్ప వారికి రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు.దళితులపై దాడులు జరిగితే అండగా ఉండి కాపాడాల్సిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఒక పథకం ప్రకారం దళితులపై దాడులు,హత్యలు చేయడం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం క్రమంగా భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేయడం కోసం ఆర్ఎస్ఎస్,బీజేపీ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.కేంద్రప్రభుత్వ హయంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తుందన్నారు.ఈ విధానాల ఫలితంగా రిజర్వేషన్ల ఉనికికి దెబ్బ తగిలి సామాజికన్యాయం సమాధి అవుతుందని పేర్కొన్నారు.ప్రయివేట్‌రంగాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్‌రంగంలో రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచి పల్లెలు, పట్టణాల్లో రోజుకు 600 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.దళితులు, గిరిజనులు, ముస్లిం మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను నిరసనగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, జిల్లా ఉపాధ్యక్షులు టేకుల సుధాకర్,జిల్లా సహాయకార్యదర్శి దేవరకొండ యాదగిరి, జిల్లా కమిటీ సభ్యురాలు గంధమల్ల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు శిక్షణ ద్వారా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



పాత్రికేయులకు శిక్షణ ద్వారా మెలకువలు సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదారి కిషోర్‌కుమార్ తెలిపారు.శనివారం పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో గల ఆడిటోరియంలో మీడియా అకాడమీ వారి ద్వారా రెండు రోజులపాటు నిర్వహించనున్న పాత్రికేయుల శిక్షణాతరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న అనేక మార్పుల కారణంగా వస్తున్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సిందని చెప్పారు.తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని అన్నారు. రాష్ట్రంలో 24800 మందికి అక్రిడిటేషన్ కార్డులు అందజేసిన ఘనత మనదేనన్నారు.మీడియా అక్కడ మీ వారు ఇస్తున్న కిట్టిలో 12 రకాల పుస్తకాలు ఉన్నాయని, క్షుణ్ణంగా చదివి మెళకువలు నేర్చుకోవాలన్నారు.రెండు రోజులు జరిగే ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆధునిక జర్నలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని చెప్పారు.పాత, నూతన జిల్లాలు ఏర్పాటు తదుపరి అన్ని జిల్లాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు మీడియా అకాడమీ ద్వారా చర్యలు చేపట్టామన్నారు.పాత్రికేయంలో వేగం పెరిగిందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాత్రికేయులకు శిక్షణ తప్పనిసరి అని చెప్పారు. నాణ్యమైన వార్తలు ప్రజలకు చేరవేయడంలో శిక్షణా కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమాజానికి మనం వార్తలను అందించాలని చెప్పారు.కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ పాత్రికేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు మీడియా అకాడమీ ద్వారా రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు.సమాజంలో జరిగిన జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా మెలకువలు, నైపుణ్యాలు నేర్చు కోవాలన్నారు. అనంతరం పత్రికల భాష తప్పొప్పులు దిద్దుబాటు అంశంపై చిల్ల మల్లేశం,సీనియర్ జర్నలిస్ట్ మఫిషియల్ ఇన్‌చార్జి వెలుగు నేర వార్తల అంశంపై, సీనియర్ జర్నలిస్టు బిటి గోవిందరెడ్డిలు పాత్రికేయులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,జెడ్పీటీసీలు సంజీవ్‌నాయక్,జీడి భిక్షం, టీయూడబ్ల్యూజే -143 జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య,టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అయితగాని రాంబాబుగౌడ్, జానయ్య,ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, జర్నలిస్టు నాయకులు కందుకూరి యాదగిరి, గుండా శ్రీనివాస్ గుప్తా, భూపతి రాములు, చల్లా చంద్రశేఖర్, సిరికొండ సైదులు, బొజ్జ ఎడ్వర్డ్, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

పోరాటయోధుల స్ఫూర్తితో ప్రజావ్యతిరేక పాలకులను గద్దె దించుదాం

• టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



పోరాట యోధులస్ఫూర్తితో ప్రజా వ్యతిరేక పాలకులు మోడీ, సీఎంకేసీఆర్‌లను గద్దెదించి రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాట స్ఫూర్తితో ముందుకెళ్దామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.హాత్ సే హాత్ జోడో అభియాన్ స్ఫూర్తితో సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి చేపట్టిన మహాపాదయాత్రలో భాగంగా 23 వ రోజు మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామం నుండి చందుపట్ల గ్రామానికి మహాపాదయాత్ర చేరుకుంది.పాదయాత్రలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యల వింటూ నేనున్నానని భరోసానిస్తూ ముందుకెళ్తున్నారన్నారు.యాత్రకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.భూమికోసం, ప్రజల విముక్తి కోసం పోరాడిన దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు జన్మనిచ్చిన చందుపట్ల చైతన్యవంతమైన గ్రామం అన్నారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు జన్మనిచ్చిన చందుపట్ల గ్రామం నుంచే పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక పాలకులు మోదీ,కేసీఆర్‌లను గద్దె దించడానికి సమరశంఖం పూరిద్దామన్నారు.రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చేస్తున్న పోరాట స్ఫూర్తితో సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాడుదామన్నారు.తెలంగాణ సెంటిమెంటుతో రెండుసార్లు గెలిచిన జగదీశ్‌రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు.సూర్యాపేట నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడుతామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలనిప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీచైర్మెన్ ముదిరెడ్డి రమణారెడ్డి,గోదాల రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకన్ననాయక్, కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగువెంకన్న,నామ ప్రవీణ్,వల్దాస్ దేవేందర్,యూత్ నాయకులు ఫారూక్, మండల నాయకులు ఎల్క నర్సిరెడ్డి,కొండ వెంకన్న, శివ, తారాసింగ్, కాంగ్రెస్ మండలనాయకులు పాల్గొన్నారు.

వైభవంగా బాలఉగ్ర నర్సింహాస్వామిచెంచులక్ష్మీ కల్యాణం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలో బాల ఉగ్రనర్సింహాస్వామి చెంచులక్ష్మీ కల్యాణమహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్దఎత్తున్న హాజరై కల్యాణాన్ని తిలకించారు.అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ నల్లజాల జగన్నాథం, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు భాషబోయిన భాస్కర్, నెట్టం నాగేంద్ర, గ్రామఅధ్యక్షులు రావిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు బుక్స్, పరీక్షాప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బుక్స్, పరీక్షాప్యాడ్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ జిల్లా శంకర్ మాట్లాడుతూ మొదటిసారి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదోతరగతి విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు.చదువు నేర్పిన గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కోదాడ మండలం కాపుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు బుక్స్ అందించామన్నారు.కస్తూరి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్స్,పరీక్షాప్యాడ్స్ అందించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సునీత, జిల్లా సుధాకర్, శ్రీకాంతాచారి, దేవరశెట్టి నాగేశ్వరరావు, పలువురు టీచర్స్ పాల్గొన్నారు.

వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకొని,డ్రాపవుట్ల సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్



కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్)పథకాన్ని అమలు చేస్తుందని వెంపటి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతె శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు ప్రభుత్వ లేదా ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులన్నారు.ప్రతిఏడాది నవంబర్,డిసెంబర్ నెలల్లో అర్హత పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు.ఈ మేరకు వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పాలవెల్లి సిద్ధార్థ ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు తెలిపారు.ఎంపికైన విద్యార్థికి ప్రతిఏడాది రూ.12 వేల చొప్పున (9వ తరగతి నుంచి ఇంటర్ వరకు) నాలుగేండ్ల పాటు స్కాలర్‌షిప్ లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థికి ఉపాధ్యాయబృందం,ఎస్‌ఎంసీ చైర్మెన్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపయ్య,కర్నాకర్, వీరమల్లు, రవీందర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



పెద్దవెంకట్‌రెడ్డి కుటుంబసభ్యులకు జూలకంటి పరామర్శ

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కోణతం పెద (బో(ర)వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పరామర్శించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నేరేడుచర్ల సర్పంచ్‌గా ఉన్న వెంకట్‌రెడ్డి నేరేడుచర్లను అభివృద్ధి పథంలో నడిపేందుకు తనకు సహకరించే వారిని, పార్టీలు వేరైనప్పటికీ నేరేడుచర్లలో కమ్యూనిస్టులతో ప్రేమగా మెలిగేవారని గుర్తు చేశారు.ఆయన మరణించే సమయం కాకున్న అనారోగ్యం కారణంగానే వారు మరణించడం ఎంతో విచారకరమన్నారు.ఆయన ఇంకొంత కాలం జీవించి ఉంటే ఆయన కుటుంబానికి మేలుగా ఉండేదన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య, మర్రి నాగేశ్వరరావు,శ్రీను పాల్గొన్నారు.



తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 15 నుంచి 29 వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌కు చేరినట్టు సంబంధిత అధికారులు తెలిపారు.మండల కేంద్రంలో మూడు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సీఎస్‌గా ప్రభాకర్‌రెడ్డి, డీఓగా లింగయ్య ,గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో సీఎస్‌గా దుర్గాభవాని, డీవోగా శ్రీనివాస్ ,సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సీఎస్‌గా శ్యామలత, డీఓగా సతీష్ విధులు నిర్వహి ంచనున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ,సీ సెట్లకు సంబంధించిన పరీక్షాపత్రాలు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో కస్టోడియన్ పుల్లయ్య, దయాకర్,వేణు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా అధికారులుగా,రాజకీయ నాయకులుగా చక్కని వేషధారణతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 12 మార్చి 2023

దేశపతి శ్రీనివాస్‌నుకలిసి మంజూల

నవతెలంగాణ -ఆలేరురూరల్



తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక పోరాట సారథి దేశపతి శ్రీనివాస్‌ను శనివారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిఘనంగా సన్మానించారు. సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

చైన్‌స్నాచర్స్ తిరుగుతున్నారు జాగ్రత్త

నవతెలంగాణ-బొమ్మలరామారం



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో చైన్ స్నాచింగ్ దొంగతనాలు, జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకన్న సూచించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా గ్రామాలలో సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. మండలంలోని సర్పంచులకు, గ్రామ పెద్దలకు, యువతకు, మహిళలకు దొంగతనాల నివారణపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు.

ఎమర్జెన్సీని తలదన్నేలా మోడీ పాలన

- ఎమ్మెల్సీ కవితకు సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి



నవతెలంగాణ-మోత్కూరు

నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని తలదన్నేలా నేడు ప్రధాని మోడీ పాలన కొనసాగిస్తున్నారని బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తూబీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో ఈడీ, సీబీఐ, ఐటీలను ఉసిగొల్పుతూ నాయకులనుభయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇతర పార్టీల నాయకులపై ఒత్తిడి, ప్రలోభాలకు గురి చేస్తూ బీజేపీలో చేర్చుకోవాలని చూస్తున్నారని, ప్రలోభాలకు తలొగ్గి బీజేపీలో చేరిన అవినీతి ఆరోపణలు ఉన్న నాయకులంతా పుణ్యాత్ములుగా మారిపోతారా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో కులాలు, మతాలు, వర్గ, వర్ణ విభేదాలకు తావివ్వకుండా ఎవరి రాజకీయం వారు చేసుకునే స్వేచ్ఛ ఉందని, ప్రజల స్వేచ్ఛను హరించేలా కులమతాలను రెచ్చగొడుతూ బీజేపీ పబ్బం గడుపుకుంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితపై లేనిపోని ఆరోపణలు సృష్టించి ప్రజల్లో బీఆర్ఎస్ కు ఉన్న ఆదరణను దెబ్బకొట్టే కుట్ర పన్నుతున్నారన్నారు. బీఆర్ఎస్ కు న్యాయవ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉందని, కవితపై మోపిన ఆరోపణలు అవాస్తవమని తేలి కడిగినముత్యంలా కవిత బయటకు వస్తారన్నారు. ఎంపీగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. దేశ మహిళా లోకం సిగ్గుపడేలా సంజయ్ వ్యాఖ్యలు ఉన్నాయని, సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో నిరసనలను ఉధృతంచేయడంతో పాటు సంజయ్ ఇంటి ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నాయకులు మలిపెద్ది రాంరెడ్డి, దబ్బెటి రమేష్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- సామాజిక కార్యకర్త పీఏ.దేవి

నవతెలంగాణ-చౌటుప్పల్



దేశంలో, రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని సామాజిక కార్యకర్త పీఏ.దేవి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన స్కూల్‌లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అమ్మాయిలు బాగా చదవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును ఆపొద్దన్నారు. ఆడపిల్లలు ఆత్మగౌరవం ఉండే విధంగా జీవించాలన్నారు. జీవితంలో బాగా చదివి తన కాళ్లపై తాను నిలబడే విధంగా ఉద్యోగం చేయాలని, అప్పుడే సమాజంలో గౌరవంగా ఉంటామన్నారు. అనంతరం ఆమెను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, నాయకులు బత్తుల జయమ్మ, ఉపాధ్యాయురాలు స్వప్న, నర్మద, పద్మ, గీత, రేణుక, అర్చన, సౌమ్య, జగదీశ్వరి, ఉషారాణి, వివిధ కళాశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర చైర్మెన్ ఆర్.విజయ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మెన్ ఆర్.విజయ్ అన్నారు. శనివారం బీఆర్ఏల పాదయాత్ర. గుట్టకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు ఎనిమిది నెలల నుండి అనేక రకాల పోరాటాలు చేశామని ,80 రోజుల సమ్మె చేశామని తెలిపారు. చలో అసెంబ్లీ నిర్వహించామని ఆ సందర్భంలో మంత్రి కేటీఆర్ సిఎస్ సోమేశ్ కుమార్ వీఆర్ఏ ప్రతినిధులతో చర్చల సందర్భంగా మునుగోడు ఎన్నికలు అవ్వగానే వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని మాట ఇచ్చారన్నారు. మునుగోడు ఎన్నికలు అవ్వగానే మరిచిపోయారన్నారు.సమస్యలను పరిష్కరించని కారణంగా ఎక్కడైతే మాట ఇచ్చి మర్చిపోయారో అదే మునుగోడు నుండి మరో పోరాటానికి సిద్ధమవ్వాలనే సంకల్పంతో ఈనెల 8న మహిళా దినోత్సవ సందర్భంగా మునుగోడు నుండి పాదయాత్ర ప్రారంభించి యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు చేరుకొని పాదయాత్ర ముగించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీఆర్ఏ హక్కుల సాధన సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి దాసరి వీరన్న , కో చైర్మన్ లక్ష్మల నరసింహారావు కన్వీనర్లు కావలి సత్యనారాయణ నార్ల శ్రీనివాస్, ముదాం చిరంజీవి, కమిటీ సభ్యులు రత్నం, భాషమోని మల్లేష్, రాజ్ కుమార్ శ్రీనివాస్, హైమద్ కిలారి దుర్గాప్రసాద్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మహిళా వైద్య శిబిరం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, ఇన్నర్ వీల్ క్లబ్, చావా ఫౌండేషన్, ఉషోదయ భారత్ సేవ సమితి వారి ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. వంద మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గూడూరు నారాయణరెడ్డి , సిడబ్ల్యూసి చైర్మెన్ బండారు జయశ్రీ, రోటరీ క్లబ్ భువనగిరి ప్రెసిడెంట్ బండారు శ్రీనివాసరావు, సెక్రెటరీ కరిపే నర్సింగరావు, అసిస్టెంట్ గవర్నర్ చన్నా లక్ష్మణ్ , ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ లావణ్య, సెక్రెటరీ జ్యోతి, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ ఇందిరా, డాక్టర్ ఎలిజిబెత్, చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజకుమార్, డాక్టర్ అశ్లేష, ఉషోదయభారత్ సేవా ఫౌండేషన్ ప్రెసిడెంట్ జి రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్పు ,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శనివారం మినిస్టర్స్ క్వార్టర్ లో పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు .మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మోత్కూరు

మండంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన చల్ల కిష్టయ్య మృతి పట్ల శనివారం ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన సర్పంచ్ దండెబోయిన మల్లేశ్‌ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. దాచారం గ్రామానికి చెందిన సూరారం వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి రూ.5 వేలు, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ ఎం.మల్లయ్య, మాజీ సర్పంచులు జినుకల మల్లయ్య, రచ్చ సంజీవరెడ్డి, బీఆర్ఎస్‌మండల ప్రధానకార్యదర్శి గిరగాని శ్రీను, నాయకులు దొండ రాజు, దొండ వెంకన్న, కప్పల లింగయ్య, జినుకల యాదగిరి,బి.నరేందర్ రెడ్డి, కురుమేటి యాదయ్య, దండెబోయిన సత్తయ్య, బండ వెంకట్ రెడ్డి, డి.సుధాకర్, ఎం. లింగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



యూత్ అధ్యక్షునిగా మహేశ్

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షునిగా బండపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా గంధ మల్ల నవీన్ ఉపాధ్యక్షులుగా సంపత్‌ను శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంధమల్ల అశోక్ ఆయనకు నియామక పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి చాడ రాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,వార్డ్ మెంబర్లు కరుణా రాజు, రాజశేఖర్ నాయకులు జగతయ్య, వెంకటేశ్వరరాజు, సోములు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



అపరిచిత, గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎండి ఇద్రీస్ అలీ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో గుర్తు తెలియని దుండగులు వరుస చైన్‌స్నాచింగ్‌లు , దొంగతనాలకు పాల్పడుతున్నారనే సమాచారం ఉందని తెలిపారు.ఆలేరు మండల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరారు. మండలంలోని గ్రామాలలో గ్రామ సభలు ఏరటు చేయాలన్నారు గ్రామ ప్రజలకు సంభందిత ప్రజాప్రతినిధులు పలు సూచనలను తెలయజేయాలని వివరించారు.గ్రామ సర్పంచులు విధిగా ఊర్లలో దప్పు చాటింపు చేయాలని కోరారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100 కు ఫోన్ చేస్తే తక్షణ సహాయం అందుతుందని పేర్కొన్నారు.

అడ్డగుడూర్ : జిల్లాలో గొలుసు దొంగ తనాలు ఎక్కువగా జరుగుతున్నాయి మహిళలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ ఉదయక్ కిరణ్ తెలిపారు. ఒంటరిగా మహిళలు బంగారు ఆభరణాలు ధరించి పొలం వద్ద కానీ ఇంటి వద్ద కానీ పని చేయుచునపుడు గుర్తు తెలియని వ్యక్తులు బండి మీద వొచ్చి ముఖానికి మాస్క్ ధరించినా,అట్టి బండి కి నెంబర్ ప్లేట్ లేకపోయిన వారి నుండి జాగ్రతగా ఉండాలి సూచించారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించిన కుంభం

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్లను శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగన్నగూడెంలో 660 ఇండ్లకు బదులు 444 కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో నాణ్యత లేదన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్,తంగెల్లపల్లి రవికుమార్,పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, పోచంపల్లి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు

టవర్ నిర్మాణ పనులు ఆపివేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని హనుమాన్ నగర్‌లో సుమిత్ డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ వారు నూతనంగా ఏర్పాటుచేస్తున్న టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్‌చేస్తూ 17,18 వార్డుల ప్రజలు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల మధ్య ఏర్పాటుచేస్తున్న టవర్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కాలనీ ప్రజలకు ఆరోగ్యం, గుండె సంబంధిత వ్యాధులకు గురవుతారని తెలిపారు. తక్షణమే టవర్ పనులు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కామిశెట్టి శైలజభాస్కర్, ప్రజలు తడక చంద్రకిరణ్, పెద్దగోని రమేశ్, మెట్టు రామచంద్రారెడ్డి, భీమిడి రాంరెడ్డి, కుంటల శశికాంత్, కాసోజు కిరణ్, దోటి శివ, ఇట్టగోని మురళి, బన్ని, కవిత, విజయ, రమ్య పాల్గొన్నారు.

సరస్వతి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ - రాజాపేట



మండలంలోని కేంద్రంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు రెండో సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి, కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బాధిని నగేష్ ,గుర్రం పాండు, రాజు, శ్రీను ,కరుణాకర్, ప్రశాంత్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో కంటి వెలుగు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని శనివారం గ్రామ సర్పంచ్ చిందం మల్లిఖార్జున్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సామల వెంకటేష్ , గ్రామ ఉపసర్పంచ్ విట్టల్ వెంకటేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ గుమ్మడి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కట్కూరి వేణు గౌడ్, బొబ్బల మీనా రెడ్డి, గుమ్ముల గణేష్, ఎర్ర మహేష్, లింగాల కృష్ణవేణి, చిగురుపల్లి మంగమ్మ కళ్లెం ఇందిరా పసల ఆరోగ్యమ్మ బీఆర్ఎస్ నాయకులు కళ్లెం సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలో మర్యాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు, వీరమల్ల అభినవ్ గుప్త సోదరి నవ్య శ్రీ ,సాయి తేజ వివాహం కీసర లలిత కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేశెట్టి చంద్రశేఖర్, యువజన రాష్ట్ర కార్యదర్శి సుధాకర్,మాజీ కీసర గుట్ట ట్రస్ట్ మెంబర్ శ్రవణ కుమార్ గుప్తా,సర్పంచ్ మహేశ్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ బాబు, శ్రవణ,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల రక్షణ కోసం సేఫ్టీమోకు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి పడి చనిపోతుండటంతో వారి రక్షణ కోసం ఉపయోగపడే పరికరం సేఫ్టీ మోకును కేజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో గీత కార్మికుల సమక్షంలో పరీక్షించారు. ఈ సందర్భంగా సేఫ్టీ మోకు తో గుండ్లపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి కృష్ణ ఆ పరికరాన్ని అమర్చుకొని తాటీచెట్టు పైకి ఎక్కి కాళ్లను వదిలివేయడంతో అతను కింద పడకుండా సేఫ్టీ మోకు రక్షణ కల్పించింది.ఈ పరికరం కల్లు గీత కార్మికులకు చాలా ఉపయోగమని పరికరాన్ని పరీక్షించిన గీత కార్మికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు , సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుధా హేమెందర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ప్రమాదాలను నివారించాలని ఉద్దేశంతో కార్మికులకు సేఫ్టీ మోకులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వానికి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మాత్యులు వి. శ్రీనివాస్ గౌడ్ ,టాడి కార్పొరేషన్ చైర్మెన్ బుర్ర వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ తరపున.కల్లు గీత కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు ఎరుకల హేమెందర్ గౌడ్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షుడు కోల వెంకటేష్ గౌడ్. మండల ఉపాధ్యక్షుడు మచ్చ నరసింహ. గుండ్లపల్లి సొసైటీ అధ్యక్షులు గంధమల్ల ఉపేందర్.ఎనుగంటి మనోహర్. పర్వాత రోహణ శిక్షకుడు శేఖర్ బాబు. ఉస్మానియా రిసెర్చ్ స్కాలర్ కల్లూరి గిరిధర్.బోయపల్లీ నాగరాజు, ఎవరెస్టు శిఖరం అధిరోహించిన ఆనంద్ కుమార్, పెద్ద గౌడ్ దూసటి హరిశంకర్, గుండ్లపల్లి రాము, సుదగాని వెంకటేష్.గుండు నరసింహ,అనంతుల ఐలయ్య.అరే నగేష్, గుండ్లపల్లీ హరిబాబు, గుండ్లపల్లీ శేఖర్, గుండ్లపాల్లీ లింగం, తదితరులు పాల్గొన్నారు.

13న చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 13న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో 10.30 గంటలకు సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు కోరారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 13న ఉదయం 10.30 గంటలకు జెండావిష్కరణతో సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించనున్నట్టు తెలిపారు. పార్టీ రాజకీయ విధానాన్ని వివరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా, మండలకమిటీలు, గ్రామశాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల సభ్యులు, పార్టీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ఉపసర్పంచ్‌లు, చైర్మెన్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ముగ్గురు దొంగల అరెస్టు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

గత ఫిబ్రవరి 12న అర్ధరాత్రి అనంతారం గ్రామం సమీపంలో గల శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడిలోకి ప్రవేశించి గుడి హుండీ తాళం పగులగొట్టి డబ్బులు, నగలు ఎత్తుకెళ్లిన దొంగలను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీసీపీ రాజేశ్‌చంద్ర, ఏసీపీ వెంకట్‌రెడ్డి, రూరల్ సిఐ వెంకటయ్య వివరాలు వెల్లడించారు. చోరీ కేసులో భువనగిరి రూరల్ పోలీసులు సీసీఎస్ వారి సహకారంతో దొంగలు హైదరాబాద్ కి చెందిన దుర్గా ప్రసాద్, షేక్ ఆరిఫ్, పల్లపు కళ్యాణ్‌గా గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకొని శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు చేధనలో కృషి చేసిన సీసీఎస్ భువనగిరి సిబ్బందిని, భువనగిరి రూరల్ కానిస్టేబుళ్ల నరేందర్, చెన్నకేశవులు, రాజేష్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

బండిసంజయ్ దిష్టిబొమ్మ దహనం



చౌటుప్పల్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ దిష్టిబొమ్మను 65వ నెంబర్ జాతీయ రహదారిపై దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, తాడూరి పరమేశ్, బొడిగె బాలకృష్ణగౌడ్, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, కానుగు శేఖర్, ఉడుగు రమేశ్‌గౌడ్, కానుగు బాలరాజు, పస్తం గంగరాములు, కట్కూరి కిరణ్, నారబోయిన శంకర్ పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో శనివారం రైల్వే గేట్ ఆవరణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుబండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సీస మహేశ్వరి అద్వర్యంలో దహనం చేసి నిరసన తెలిపారు.అనంతరం బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎమ్‌డి.ఇద్రిస్ అలీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ,మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ,ఆడెపు బాలస్వామి ,కుండె సంపత్ ,మొరిగాడి ఇందిర,కో ఆప్షన్ మెంబర్ బింగి లత, పిఎసిఎస్. వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ ,యాట జయ ,మొరిగాడి సుజాత ,విలాసాగర్ రేణుక ,ఆలేటి అరుణ ,జూకంటి భాగ్య ,పాము సువర్ణ ,తదితరులు పాల్గొన్నారు.



. **రాజాపేట:** ఎమ్మెల్సీ చేసిన కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నాకిర్తి రాజిరెడ్డి ఎంపీపీ గోపగాని బాలమణి విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, నరసింహులు, పల్లె సంతోష్ గౌడ్ ,కరాటే బాలు ,వీరేశం, సిద్ధులు, బిక్షపతి, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం ,ఎడ్ల బాలలక్ష్మి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు:ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారంమున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షుడు మల్లం అనిత, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ మారయ్య, కౌన్సిలర్లు దబ్బెటి విజయ, మలిపెద్ది రజిత, ఎండి.షాహినుల్తాన, నాయకురాళ్లు దబ్బెటిశైలజ, మొగుళ్ల అనురాధ, కట్టా ఇంద్రాజ్యోతి, పైళ్ల సాత్విక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకటయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎమ్మెల్సీ కవిత ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు.అనంతరం ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనంచ చేశారు.బండిసంజయ్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా


నేరేడుచర్లలో..

నాయకురాలు, ఎంపీటీసీ చెరకు సృజన,మాజీ ఎంపీటీసీ కాంతమ్మ, విమల, అరుణ, పద్మ, వెంకటమ్మ,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండసీతయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటిసైదులు,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, దీప్లానాయక్, మధు,మల్లేష్,రవికుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో బండి సంజయ్ దిష్టిబొమ్మను ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపట పద్మ మధుసూదన్, కౌన్సిలర్ మేధార లలిత, వైస్ఎంపీపీ మల్లెలరాణి,పట్టణ మహిళా అధ్యక్షురాలు రోజా రమణి, సైదాబీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో..

నేరేడుచర్ల: పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండిసంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు,మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు,మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్ బాబు, నియోజకవర్గ నాయకులు వల్లంసెట్ల రమేష్‌బాబు, సింగిల్‌విండో చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం మార్కండేయ, మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, అధికార ప్రతినిధి ఇంజమూరి మల్లయ్య, పల్లెపంగనాగరాజు, కట్ల కళావతి


తుంగతుర్తిలో...

పాల్గొన్నారు.

నూతనకల్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల కందాల దామోదర్‌రెడ్డి కోరారు.

మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, మండలనాయకులు పన్నాల మల్లారెడ్డి, సైదిరెడ్డి, గోరుగంటి రామకిషన్‌రావు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : స్థానిక ఇందిరాసెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్


కోదాడలో...

చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు గుండా వనికుమారి దొంతిరెడ్డి పద్మారాంరెడ్డి, చెవుల కవిత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలకేంద్రంలో చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమురు గొమ్ముల స్నేహలత,కౌన్సిలర్లు సంకేపల్లి జ్యోతి నరోత్తంరెడ్డి, పొన్న రాజ్యలక్ష్మి, కుదురుపాక శ్రీలత రాములు, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, కోఆప్షన్ సభ్యురాలు ఏమోజు గోవిందమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నాయకులు దూపటి రవీందర్, సందీప్ నేత, మోహన్‌బాబు, త్రిశూల్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..రామాపురం గ్రామానికి చెందిన మోదే.సతీష్,తండ్రి లింగయ్య, వయసు 28, అను యువకుడు జీవితం పై విరక్తి చెంది అనారోగ్య కారణాలతో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా భార్య గమనించి, ఇరుగుపొరుగు వారి సహాయంతో 108 అంబులెన్స్‌కు కాల్ చేసింది.తద్వారా ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సంతు సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 13న నూతనకల్ మండలకేంద్రంలో నిర్వహించనున్న గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్టీ సెల్ మండలఅధ్యక్షులు లకావత్ నర్సింహ కోరారు.శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన గిరిజన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు బంజారుల అభివృద్ధికి సేవాలాల్ చేసిన కృషిని కొనియాడారు.సోమవారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించే సేవాలాల్ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతున్నారన్నారు.కావున మండలపరిధిలోని వివిధ గ్రామాల గిరిజన ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దీప్లానాయక్, లకావత్ యాకునాయక్,గుగులోత్ ఈరోజీ,గుగులోతు వెంకన్న, కాంతమ్మరాములునాయక్, పూర్ణానాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామ గ్రామాన కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని గణపవరం, తొగర్రాయి, బీక్యాతండా,రామలక్ష్మీపురం గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా డోర్ పోస్టర్స్, కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు వెంకటాచారి, ఎంపీటీసీ హిమబిందు సుమన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టా వెంకట్రావమ్మ రాంరెడ్డి, గంగిరెడ్డి కన్నారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్‌చైర్మెన్ సుభాష్‌రెడ్డి, గ్రామఅధ్యక్షులు కొప్పుల సాగర్‌రెడ్డి, కాంతిరిపి పాపులు,సుబ్బారెడ్డి సింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ ఇర్ల అన్నపూర్ణమ్మ సీతారామరెడ్డి, నారపరెడ్డి, జాబిశెట్టి నాగప్రసాద్, బండిచిన్నకోటయ్య పాల్గొన్నారు.

'న్యూబ్రిలియంట్'లో స్వపరిపాలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని అమ్మనబోలు గ్రామంలో గల న్యూ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌గా బీ.యశ్వంత్, ప్రధానమంత్రిగా ఎస్కే.జావేద్ ముఖ్యమంత్రిగా, జీ.మణికంఠ, హోమ్ మినిస్టర్‌గా కే. మణికంఠ వివిధ పాత్రలు విద్యార్థులు పోషించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రామ్‌రెడ్డి, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఖమ్మం పాటి అంజయ్య, పాఠశాల చైర్మెన్ కొమిరిశెట్టి పాండు, పాఠశాల డైరెక్టర్ పెండ్యాల నరసింహ, పాఠశాల కరస్పాండెంట్ ఏ.వెంకటిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 15వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి.మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ మోడల్ కాలేజీ,తిరుమల సహకార జూనియర్ కాలేజీలను పరీక్షాకేంద్రాలుగా ఏర్పాటు చేశారు.తెలంగాణ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 284 మంది ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 325 మంది కాగా తిరుమల సహకార జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మొత్తం విద్యార్థులు 139 మంది ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 138 మంది హాజరుకానున్నారు.దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రాలు తేదీ 11-03-2023న స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయని కస్టోడియన్, చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరీక్షాకేంద్రాల డిపార్టుమెంటల్ ఆఫీసర్స్ డి.నవీన్, నయీమ్, చీఫ్ సూపరింటెండెంట్లు వేముల బాలరాజు, హయగ్రీవమూర్తి, సీహెచ్.లింగం, భిక్షానాయక్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనర్సింహాస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో ప్రకృతి సౌందర్యాల నడుమ కొలువైన శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వార్షికబ్రహ్మోత్సవాల సందర్భంగా రెండోరోజు శ్రీ సుదర్శనహోమం శ్రీమాన్ రవికుమారా చార్యులు, అరవిందాచార్యులువారి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగినది. సుమారు200ల మందికి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి అపూర్వ స్పందన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తెలంగాణలో టీడీపీ నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమానికి మంచి స్పందన ఉందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ హయాంలో ఎన్టీఆర్,చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో బలహీన వర్గాలకు ఉన్న రాజకీయవేదిక టీడీపీనేనని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో టీడీపీకి ఆదరణ ఉందని మంగళవారం నుండి నారాయణపూర్ మండలంలో నిర్వహించే ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ కన్వీనర్ ఏర్పుల సుదర్శన్. నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి , నెట్టు శ్రీకాంత్. ముత్యాల విజయ్ కుమార్, మేకల వెంకటయ్య, గోపరాజు బిక్షం, వలిగొండ మాధవ్. వావిళ్ళ సత్తయ్య. తండ వెంకన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.



లిక్కర్‌స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే బండి సంజయ్ దిష్టిబొమ్మలు దహనం

నవతెలంగాణ-తుంగతుర్తి

లిక్కర్ స్కామ్ చేసిన వారిని వదిలేసి బండి సంజయ్ దిష్టిబొమ్మలు దహనాలు చేయడం అవివేకమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మలను దహనం చేయడం బీఆర్ఎస్ నాయకులు అవివేకమన్నారు.లిక్కర్ స్కామ్‌లో కవిత విచారణ అంశం నుండి ప్రజలను పక్కదారి పట్టించేందుకే బీఆర్ఎస్ మూడు రోజుల కింద మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ, ఒక బీసీ నాయకుని ఎదుగుదలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామాలు అన్నారు.బండి సంజయ్, బీజేపీ మహిళలను ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటుందన్నారు.ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఏ ఒక్క రోజు కూడా మహిళల హక్కుల గురించి మాట్లాడని కవిత తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఈ సమయంలో మహిళల హక్కుల కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు మహిళలను వేధిస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్,ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, కత్తుల నరేష్, నారాయణదాసు నాగరాజు,పులిపంపుల సైదులు, నవీన్ పాల్గొన్నారు.



పాలడుగులో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా జరిగాయి. శనివారం బొడ్రాయి శీతలాపరమేశ్వరిదేవి ప్రతిష్టను వేదపండితుల మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతిష్ఠాపనోత్సవాలు శివానందశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, ఫిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సర్పంచ్ మరిపెల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంతు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరువల్లి సంతోష్ రెడ్డి, టి.మేఘారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ముందుకుసాగాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండి ముందుకు సాగాలనిసర్పంచ్ కోటగిరి పండరి అన్నారు. శుక్రవారం మండలంలోని మందనపల్లి గ్రామంలో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మహేందర్, వాలింటర్ హేమలత ,మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, ప్రమీల, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మధు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో శ్రీ సాలగ్రామ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయన వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన కల్యాణోత్సవంలో జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీటీసీ చిరబోయిన సావిత్రి కుమారస్వామి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిరబోయిన సావిత్రి కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు నల్ల వెంకన్న, సత్యనారాయణ, బొడ్డుపల్లి నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

'పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి'

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 15వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పూర్తి వసతులు కల్పించాలని, ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకోవాలని కోరారు. హాల్ టికెట్ల పేరుతో ప్రయివేట్ విద్యాసంస్థలు విద్యార్థులను వేధిస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం తగదని, ఇటువంటి వారిపైన వెంటనే విచారణ జరిపి యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భూషరాజు రాము, అనిల్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌పై అసత్య ఆరోపణలు

నవతెలంగాణ-డిండి

ముఖ్యమంత్రి బిడ్డ ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంలో చిక్కుకొని తెలంగాణ రాష్ట్ర పరువు తీసిందని, ఆ విషయం ప్రజలలోకి వెళ్ళకుండ ఉండాలనే ఉద్దేశంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఘనంగా సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వేడుకలు



నవ తెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని నమాత్‌పెల్లి గ్రామంలో శనివారం స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డిలు లు హాజరై, ఆలయంలో వేరువేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సూబ్బురు భీరు మల్లయ్య, గ్రామ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపిటిసి మట్ట పారిజాత శంకర్ బాబు, ఆలయ కమిటీ చైర్మెన్‌అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నరసింహ స్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ నిర్మాణ దాత ముసలి ఉదయ్ కుమార్ రెడ్డి , సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, నందనం సర్పంచ్ కడమంచి ప్రభాకర్, ఏర్రంబల్లి సర్పంచ్ గాదే యశోద, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, నాయకులు ర్యాకల శ్రీనివాస్, గాదే ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆలయ ధర్మకర్తలు జిట్టా చంద్రారెడ్డి, కంబాలపల్లి మంగమ్మ అంజనేయులు, పబ్బతి జంగయ్య, సూర్పంగ సత్తమ్మ , వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

మండలంలోని నమత్ పెల్లి గ్రామంలో స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి కల్యాణం సందర్భంగాశనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం రావి సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏలముల శాలిని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ఇలవేల్పు లక్ష్మి నరసింహ స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో భువనగిరి జిల్లా, నియోజకవర్గం, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవానికి సర్పంచ్, ఎంపీటీసీలను పిలవకపోవడం బాధాకరం



నమాత్‌పెల్లి గ్రామంలో స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రాంగణంలో జరిగిన కల్యాణోత్సవానికి స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలను పిలవకపోవడం సరికాదని సర్పంచ్ ఎలముల శాలిని జంగయ్య యాదవ్ ఆరోపించారు. శనివారం దేవాలయ ఆవరణలో మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం తాత్కాలికంగా చేస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రోత్సాహంతో చైర్మెన్ పదవి తెచ్చుకుని సర్పంచ్, ఎంపీటీసీ, స్థానిక ప్రజాప్రతితులను కావాలని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత మూడేండ్లుగా స్థానిక ప్రజాప్రతి నిధులను చుట్టూ ముట్టున్న సర్పంచ్‌లను దాతలు గౌరవిస్తూ కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇదే కాకుండా దేవాలయాన్ని నిర్మాణాన్ని అడ్డుపడి కావాలని ఉద్దేశంతో ఎమ్మెల్యేగా చైర్మెన్ చేసింది స్థానిక ప్రజాప్రతినిధుల దాతలను అవమానపరచడం కోసమేనా అని ప్రశ్నించారు. దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎల్లంల వెంకటేశం, బతీని నరేష్ గౌడ్, జిట్ట అనిత అశోక్ రెడ్డి, బొబ్బురి నరసింహ, కంబాలపల్లి జంగయ్య, సుర్పంగ నరసింహ, తెలజురి మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ఆలేరు రూరల్

ఆలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : పట్టణకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు.అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ .,ఉపాధ్యాయులు శ్యామసుందరి, ఎన్ సీసీ అధికారి దూడల వెంకటేష్, విజయలక్ష్మి,యోగేశ్వర్ రావు, కాజా అలీ, హరినాథ్ రెడ్డి, సాంబశివ, నవీన్, కవిత, మేరీ స్వరూపరాణి, లక్ష్మమ్మ, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి.రవీందర్ రెడ్డి, కరస్పాండెంట్ బి.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నేమిల గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయులు గంట్ల బుగ్గారెడ్డి, భారతి, ప్రసూన కుమారి, అసీనుద్దీన్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ నమోదు ప్రక్రియ

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పాల్తీ తండాలో పీఎం జేఏవై, ఆరోగ్యశ్రీ, హెల్త్ కేర్ ట్రస్ట్, తెలంగాణ ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఈకేవైసి నమోదు ప్రక్రియ కార్యక్రమం నాగర్జునసాగర్ నియోజకవర్గ గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం వేగవంతంగా జరుగుతుంది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గ్రామంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరే విదంగా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పాల్తీ హరిలాల్, పాల్తీ సోమ్లా పాల్తీ వెంకట్రావు, పాల్తీ ప్రవీణ్ పాల్గొన్నారు.



'ప్రజా ప్రతినిధుల కబంధహస్తాల్లో పోలీస్ స్టేషన్లు'

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషను అధికార ప్రజా ప్రతినిధుల కబద్ద హస్తాలలో ఉన్నాయని బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు పోలె విష్ణు ఆరోపించారు. శనివారం చింతపల్లి మండల కేంద్రంలో బహుజన సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్ట్ న్యాయవాది పోలె విష్ణు మాట్లాడారు. స్థానిక అధికార అగ్రకుల రెడ్ల ప్రజా ప్రతినిధులు ఏకమై భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. భూకబ్జాలకు పాలుపడుతున్న అధికార పార్టీ అనుచరులకు అనుకూలంగా వ్యహరిస్తలేరని, స్థానిక అధికార రాజకీయ నాయకులు ఎమ్మెల్యే రవీందర్ కుమార్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికార, ప్రతిపక్ష రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ బద్దంగా అధికారులు విధులు నిర్వహించారని కోరారు. చింతపల్లిలోని అక్రమాలకు అడ్డుకట్ట పడాలన్న, అధికార పార్టీ ఆగడాలు ఆగాలన్నా, ప్రజలకు శాంతియుత వాతావరణం కలిపించాలన్నా తిరిగి ఎస్ఐ రమేష్‌ని చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బహుజన సైన్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారాల ఆంజనేయులు, భాస్కర్, చీరంజీవి, వెంకటేష్ మొదలైన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి పూరిల్లు, గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు, గడ్డివాము దగ్ధమైన సంఘటన మర్రిగూడ మండలంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన జిడ్డు నరసమ్మకు రెండు అర్రల పూరి గుడిసె ఉంది. వ్యవసాయ పనుల నిమిత్తం ఆమె చేను దగ్గరికి వెళ్ళగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా కాలి బూడిదైపోయింది. పక్కనే గుడిసెకు ఆనుకొని ఉన్న బీఆర్ఎస్ కార్యకర్త దామెర జంగయ్య గడ్డివాము సైతం పూర్తిగా కాలిపోయింది. ఇరు కుటుంబాలు నిరుపేద కుటుంబాలు కావడంతో రోడ్డునపడ్డాయి. సుమారుగా చేరో లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తమని ఆదుకోవాలని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు బాధితులను ఓదార్చి ప్రభుత్వం తరపున సాయం అందెల చర్యలు తీసుకుంటామన్నారు.